# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267

సంపుటి : 16 సంచిక : 040 మంగళవారం 18-08-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-



**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546


## వేయి స్తంభాల దేవాలయంలో ఘనంగా... నాగ పంచమి రుద్రాభిషేకాలు..

### పంచామృతాలతో.. నవరసాలతో.. నాగేంద్ర స్వామిని అభిషేకించిన.. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ

**సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

చారిత్రిక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో శ్రావణమాసం మొదటి సోమ వారం నాగుల పంచమి పురస్క రించుకొని ఉదయం ఐదు గంట లకు సుప్రభాత సేవ ఉత్తిష్ఠ గణపతికి నారికేల జలాభిషేకం రుద్రేశ్వర స్వామికి న్యాసపూర్వ క ఏకాదశ రుద్రాభిషేకం 200 మంది పుణ్య దంపతులకు నమకచమకాదులతో రుద్ర అధ్యాయంతో భక్తులు శివ పంచాక్షరి మంత్రాన్ని జపిస్తుం డగా సామూహిక రుద్రాభిషే కాలు నిర్వర్తించడం జరిగినది లోక కళ్యాణార్థం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సంక్షేమం కొరకు గణపతి నవగ్రహ జయాధి పంచసూక్త విధానంతో మహా రుద్ర హోమం వైభవోపేతంగా నిర్వహించడం జరిగినది. ఆలయ నాట్య మండ పంలో శ్రీ వల్లి సమేత నాగేంద్ర స్వామికి సుబ్రమణ్య స్వామికి పంచామృతాభిషేకం నాగసూక్త విధానంతో పూజాదికాలు నిర్వ ర్తించడం జరిగినది నాగారాధన సనాతన కాలం నుండి నాగ పూజకు ప్రతీకగా ఆరాధించడం జరుగుతుంది నాగ శబ్దంతో ఎన్నో గ్రామాలు ఉన్నాయి నాగ దేవతకు సంవత్సరములో రెండు మార్లు అనగా శ్రావణ శుక్ల పంచమి కార్తీక శుద్ధ చవితి నాడు పండుగ జరపడం విశేషం పురాణాల ప్రకారంగా బ్రహ్మదేవుడి మానస పుత్రుడైన కశ్యప ప్రజాపతికి అనేకమంది భార్యలు ఉన్నారు వారిలో కద్రువ వినత అనే ఇద్దరు అక్క చెల్లెలు ఉన్నారు కశ్యప మహా రుషి అనుగ్రహంతో కద్రులకు ఆదిశేషుడు వాసకి తక్షకుడు ఐరావతుడు లాంటి మహా సర్పాలతో కూడిన నాగజాతి జన్మించింది వారు జన్మించిన తిధి శ్రావణ శుద్ధ పంచమి నాడు జన్మించిన నాగులు సృష్టిని భయభ్రాంతులకు గురి చేసినాయట దీనితో తల్లి కద్రువ కూడా ఒకానొక సందర్భంలో తన కుమారులైన సర్పాలని జనమేయుడు చేసే సర్పయాగంలో మానవులకు హాని చేస్తే, బసవమవుతాయని శపిస్తుంది. సర్పలన్నీ శ్రావణ శుద్ధ పంచమి నాడే బ్రహ్మ దేవు ని శరణు కోరాయి. అప్పుడు బ్రహ్మదేవుడు సర్పాలు కేవలం దుష్టులను మాత్రమే కాటు వేయాలని సాధువులను హింసించకూడదని శాసించా యి. అ నాగమము ఉదరంతో భూమిని పట్టుకుని పాకేది అని అర్థము మహిళలు అంతా కూడా వసంతానం సౌభాగ్యం కోసం మహిళలు పుట్టలలో పాలు పోసినారు.



నాగేంద్ర స్వామి దర్శించుకుని పుట్టలలో పాలు పోసి నవరంధ్రాల నుండి వెలుపడే కామక్రోధలోబాది విశాలను పాలతో నియంత్రిం చాలని అర్థం నాగదేవత సంతానాన్ని సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది కు జదోషం వల్ల వివాహాలు ఆలస్యం అయితే నాగభోజనం చేస్తే ఫలితం ఉంటుంది నాకు పాము యోగ శాస్త్రంలో కుండలిని శక్తికి ప్రత్యేక అందుకే మన వెన్ను ముకకు అంటారు పాము శాంత స్వభావి ఎంతో కరుణ కలిగి ఉంటుంది తన వేయి పడగల పైన భూమండలాన్ని అలసట లేకుండా ఓపికతో వస్తుంది మహా నాగమైన అనంత దేవుడు తనకు అనుగ్రహం చూపాలని భావం ఆధునిక యుగములో సర్ప ధర్మ దేవతకు ప్రతీకగా చూపిస్తుంది తీవ్ర కృషిచేసి త్రిమూర్తుల సరసన చేయ బడడం తన పట్టుదలను చూపిస్తుంది తన శత్రువు విష్ణువాహనుడైన గరుత్మం తునితో సఖ్యతతో ఉండి తమ సామరస్యాన్ని చూపింది శంకరుడి గళంలో హారమై విష్ణువుకు పాను పైన నాగరా జును ఆరాధించుట నాగ పూజ అనంతరం దేవాల య ప్రాంగణంలో ప్రముఖ శివ భక్తుడైన మామిడాల గణపతి ఆధ్వర్యంలో వేలాదిమంది పేద భక్తులకు శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకొని అన్నదానం చేయడం జరిగినది అన్నం పర బ్రహ్మ స్వరూపంగా భావించి భక్తులు స్వీకరించారు ఈరోజు పూజా కార్యక్రమంలో మార్వా డి మహిళలు పూజ కార్యక్రమం లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగ కుండా ఆలయ కార్యనిర్వ హణాధికారి డి. అనిల్ కుమార్ పర్యవేక్షించారు ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ నాగేంద్ర స్వామికి పంచామృత ములతోని నవరసాలతోని అభిషేకించడం జరిగినది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసుకోవడం విశేషం..

## ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం కాంగ్రెస్..

### మాయ మాటలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.. దళితులను ధనవంతులు చేయాలని.. దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్‌దే.. మాజీ ప్రభుత్వ చీఫ్ విప్. మాజీ ఎమ్మెల్యే దాస్యం






**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

ఇచ్చిన మాటలను విస్మరించి ప్రజాధనాన్ని లూటీ చేస్తూ, అన్ని వర్గాల ప్రజలను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమ కొండలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అబద్ధాలు చెప్పి 3 సంవత్స రాలు ప్రభుత్వ పాలన సాగింది. మోసం దగా ప్రజాధనాన్ని లూటీ చేయడమే ఏకైక లక్ష్యం గా రేవంత్ రెడ్డి పాలన కొన సాగిందంటూ వారు మండి పడ్డారు. కెసిఆర్ నిర్మాణం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ ను రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత కుటుంబ పెద్దగా ఆలోచించి అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలని అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు. దళితులను ధనవం తులు చేయాలని దళిత బంధు పథకాన్ని అమలు చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుంది.

అదికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నది.. నవ్వు చేసిన అభివృద్ధి ఏంటి.. చెప్పు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ నాయకులకు నీ కంటే ఎక్కువ తిట్లు వచ్చు... కానీ మాకు సంస్కారం అడ్డు వస్తుంది. రేవంత్ రెడ్డి అన్ని పార్టీలు తిరిగి కాంగ్రెస్ లోకి వచ్చాడు. కెసిఆర్ సోషల్ జస్టిస్ చేసిన మహనీయులు.

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందించే కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకా లను అమలు కాకుండా కోర్టు లో నీ మిత్రుడి తో పిల్ వేయిం చి స్టే తెపించావ్... ఇప్పటి వరకు కౌంటర్ దాఖలు చేయ లేదు. కల్యాణలక్ష్మి పథకాన్ని ఆపాలని చూస్తూ ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం బి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమం చేసి సాధించు కున్నాం. రానున్న రోజుల్లో 420 హామీలను అమలు చేయకుంటే నిన్ను నీ పార్టీనీ తరిమి తరిమి కొడతారు అని దాస్య హెచ్చరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ ను తిట్టడం తప్ప పరకాలకు ఏం ఇచ్చి వెల్లవ్, అని ప్రశ్నించారు. కేసీఆర్ ను తిట్టడం కోసమే మీటింగ్లు పెడుతున్నారు అని ఆరోపించారు. ఆర్ టి సి బస్ లో తీసుకురావాలి.. వల్లే భోజనం చేయించాలి అని ప్రజలను మీటింగ్ కు తెచ్చావు.. కేసీఆర్ తీసుకువచ్చిన కాకతీయ టెక్స్టైల్ పార్క్ ను తీసుకువచ్చారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అనేక సార్లు చెప్పాడు. రైతులకు సమయానికి యూరియా ఇవ్వడానికి నీకు ఏంటి.. అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి .. పరకాల ఎమ్మెల్యే పేరు మరిచిపోయాడు. స్టేజి పక్కనే నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ ను ఎందుకు పట్టించుకోలేదు. రేవంత్ రెడ్డి పర్యటన సంద ర్భంగా బి ఆర్ ఎస్ కార్యకర్తలు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లకు తరలించారు. ప్రజా ధనాన్ని వృధా చేయడానికే మీటింగ్ లు పెడుతున్నారు. ఈ విలేకరుల సమావేశంలో కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు చింతల సదానందం, శోభన్ కుమార్, రామ్మూర్తి, జోరిక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ కొనసాగించాలి పేదింటి ఆడబిడ్డ గెలవాలి : బిఆర్ఎస్




**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకం కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ పట్టణంలో క్యాతన్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తహసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ పథకాలను ఎవరు చెరపలేరని పేదల మనసుల్లో నుంచి తొలగించలేరని కళ్యాణ లక్ష్మీ కొనసాగాలి పేదింటి ఆడబిడ్డ గెలవాలని 1,00,116 రూపాయలు భరోసా కల్పించాడని కళ్యాణ లక్ష్మీ పథకం నిలవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో రానున్న రోజుల్లో మరింత ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్యాతన్ పల్లి మున్సిపల్ చైర్మన్ పర్సన్ సంధ్యారాణి, డాక్టర్ రాజా రమేష్, బిఆర్ఎస్ నాయకులు ఎండి అబ్బాస్ కొంగల తిరుపతిరెడ్డి సూరిబాబు తోటా సురేందర్ మొహరం శ్రీనివాస్ మజార్ సలావుద్దీన్ అద్దె శ్రీకాంత్ శ్రీకాంత్ జూల శ్రీనివాస్ నరసింహులు రాజనర్సు మందమర్రి మండలం, క్యాతన్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు,యువజన, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు, మహిళా నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

## సనత్ నగర్ టిమ్స్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్..



(హైదరాబాద్)

అత్యాధునిక వైద్య సదుపాయాలతో నిర్మించిన సనత్ నగర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. సీఎం వెంటే ఉన్నారు. ప్రారంభోత్సవం అనంతరం.. ఓపీ కౌంటర్ కు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రూ.1126 కోట్లతో నిర్మించిన సనత్ నగర్ టిమ్స్ లో 1000కి పైగా పడకలు, 300 ఐసీయూ బెడ్స్, దాదాపు 30 వరకూ ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి.

**కార్పొరేట్‌కు ధీటుగా వసతులు..** పేద, మధ్యతరగతి ప్రజలకు పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ తరహా వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రిని తీర్చిదిద్దారు. 1082 పడకల సామర్థ్యంతో రూపుదిద్దుకున్న ఈ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ కోసం ప్రత్యేకంగా 300 ఐసీయూ పడకలు, సంక్లిష్టమైన సర్జరీల కోసం 31 అత్యాధునిక మేజర్ ఆపరేషన్ థియేటర్లను సిద్ధం చేశారు. నిన్నటివరకు సాధారణ ఓపీ సేవలు, ట్రయల్ రన్ మాత్రమే కొనసాగగా.. నేటి ప్రారంభోత్సవంతో పూర్తిస్థాయి సూపర్ స్పెషాలిటీ సేవలు అధికారికంగా రోగులకు అందుబాటులోకి రానున్నాయి.

**సమగ్ర వైద్యం.. ఒకే ప్రాంగణం..** గుండె, కిడ్నీ, కాలేయం, మెదడు సంబంధిత వ్యాధులతో పాటు అత్యవసర ట్రామా, క్యాన్సర్, అవయవ మార్పిడి వంటి 37 ప్రధాన వైద్య విభాగాలకు చెందిన నిపుణులు ఇక్కడ సేవలు అందించనున్నారు. కార్డియాక్, రీనల్, న్యూరో, ట్రామా వంటి కీలక రంగాల్లో ప్రత్యేక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కేంద్రాలతో పాటు అధునాతన ఇంటర్వెన్షనల్ రేడియాలజీ, డయాగ్నస్టిక్ ల్యాబ్‌లు రోగులకు వేగవంతమైన వైద్య పరీక్షలను అందించనున్నాయి.

ఈ భారీ ప్రాజెక్టు ప్రారంభంతో రాజధాని హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చే రోగులకు గాంధీ, ఉస్మానియా, నిమ్స్‌లపై ఉండే భారం తగ్గి, నాణ్యమైన స్పెషాలిటీ వైద్యం మరింత చేరువకానుంది.

## విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్.. దేశంలోనే తొలిసారి : మంత్రి వివేక్



(మెదక్)

దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈరోజు(సోమవారం) జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు..

స్థానిక పరిశ్రమలకు కూడా ఉద్యోగులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని.. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ.25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సై కానిస్టేబుల్ ఉచిత ఫ్రీ కోచింగ్ సెంటర్..





**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి లో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సై, కానిస్టేబుల్ అన్ని పోటీ పరీక్షల కోసం కాక ఫ్రీ కోచింగ్ సెంటర్ 60 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమానికి తాసిల్దార్ కార్యాలయంలో ఎదురుగా ఉన్న షెడ్డు స్థలాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి,రాయలింగు, అధికారులు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు గుడ్ల రమేష్,సునీల్,సాగర్, విజయ్,తదితరులు, పాల్గొన్నారు.

# నిజాంకు తల ఒగ్గని వీర వనిత ఆది లక్ష్మి దేవమ్మ

## ఆగస్టు 18.. మహారాణి ఆది లక్ష్మి దేవమ్మ వర్ధంతి



తమ ఆత్మగౌరవం నిలబెట్టు కోవడం కోసం, పరంపరానుగత హక్కు కోసం, జీవించే హక్కు కోసం ఎందరో సుదీర్ఘంగా సాగిన స్వాతంత్ర్య సమరంలో అసామాన్య రీతిలో పాలు పంచుకున్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి ఎంతో మంది వీరవనితలు సైతం తామూ తక్కువేమీ కాదని నిరూపించారు. అలాగే నిజాం వ్యతిరేక పోరాటం లోనూ భాగస్వాములు అయిన వారిలో వీర వనిత లు కూడా ఉ న్నారు. చరిత్ర పుటల్లో చోటు దక్కించు కున్నారు. అలాంటి వీర వనితలలో గద్వాల సంస్థానాధీశురాలు మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ అగ్ర భాగాన నిలిచింది. ముష్టిపల్లి ఇంటిపేరు కలిగిన గద్వాల సంస్థానా ధీశులు పాకనాటి రెడ్లు కాగా, వారి ప్రథమ రాజధాని రాజపత్రాల్లో కేశవనగరంగా పేర్కొన బడిన పూడూరు. వీరు గధ, వాలు అనే ఆయుధాలను ఉపయో గించి శత్రువులపై విజయం సాధించడం వలన వీరు నిర్మించిన నగరానికి గదవాలు అనే పేరు వచ్చింది. అనంతరం గద్వాలగా వ్యవహరించ బడుతున్నట్లు చరిత్ర కారుల భావన.. గద్వాల సంస్థానానికి ఆద్యుడు పెద్ద సోమ భూపాల్ (సోమనాద్రి). గద్వాల సంస్థానాన్ని పరిపాలించిన చివరి పాలకురాలు మహారాణి ఆది లక్ష్మి దేవమ్మ.

వాస్తవానికి గద్వాల్ సంస్థాన పాలకులు హైదరాబాద్ నిజాంకు సామంతులు. సంస్థానం ఒకప్పుడు రాయ చూరు జిల్లాలో భాగంగా ఉండేది. తర్వాత అవిభక్త మహబూబ్ నగర్, ఇప్పుడు జోగులాంబ గద్వాల్ జిల్లాలోని గద్వాల్ . జిల్లాలోని కోటల న్నిటి లోకి ప్రసిద్ధిచెందిన గద్వాల పట్టణం నడి బొడ్డున ఉంది. ఈ కోటను రాజా పెద్ద సోమభూపాలుడు అలియాస్ నల్ల సోమనాద్రి సా.శ.1662లో కృష్ణా నది తీరాన గద్వాల కోట నిర్మించి తుంగభద్రకు దక్షిణాన రాజ్యాన్ని బనగానపల్లె, ఆదోని, సిరివెళ్ల, నంద్యాల, సిద్ధాపురం, ఆత్మకూరు, అహోబిళం, కర్నూలు మొదలైన ప్రాంతాలకు విస్తరింప జేశాడు. ఈ సంస్థానం కింద 103 పెద్ద గ్రామాలు, 26 జాగీరులు ఉండేవి. ఇదే కోటలో చెన్నకేశవ స్వామి దేవాల యాన్ని సోమనాద్రియే అత్యంత సుందరంగా నిర్మించాడు. సంస్థానపు వీర వనిత మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ విగ్రహాన్ని కూడా ఇటీవలి కాలంలో ఏర్పాటు చేశారు.

కాకతీయ సామ్రాజ్య పతనం తర్వాత గద్వాల సంస్థానా ధీశు లు బహుమనీ సామ్రాజ్యం సామంతులు అయ్యారు. వంశ చరిత్ర ప్రకారం గద్వాలను పెద్ద వీరారెడ్డి, పెద్దన్న భూపాలుడు, సర్గారెడ్డి, వీరారెడ్డి, కుమార వీరారెడ్డి తదితర ప్రముఖ సంస్థానా ధీశులు పరిపాలిం చారు. 1663 నుండి 1950 వరకు గద్వాల సంస్థానాధీశు ల ఆధీనంలో ఉండిన ఈ కోట, సంస్థానాల రద్దు తరువాత ప్రభుత్వ పరమైంది. ఇక అసలు విషయానికి వస్తే...మహారాణి ఆది లక్ష్మి దేవమ్మ గద్వాల సంస్థానాన్ని పాలించిన మహారాణి. రాజా చిన సీతారామభూపాలుని భార్య. ఆయన అనంతరం 1946 నుండి 1949 వరకు పాలన కొనసాగించింది. ఆమె సంస్థానపు చివరి పాలకురాలు కూడా. నిజాం నవాబును ఎదురించిన వీరవనిత. గద్వాల సంస్థానాన్ని స్వతంత్ర సంస్థానంగా ప్రకటించి పాలించింది. సీతారామ భూపాలునికి సంతానం లేక పోవడంచే నిజాం నవాబు మీర్ ఉ స్మాన్ అలీఖాన్ తమ రాజ్యంలో గద్వాల సంస్థానాన్ని కలుపుకుంటే, రాణి న్యాయ పోరాటం చేసి సంస్థానాన్ని తిరిగి చేజిక్కించుకున్న వీరనారి. 1947లో నిజాం పాలనలో గద్వాల సంస్థానానికి ఆది లక్ష్మి దేవమ్మ సామంత రాణి. ఆమె హైదరాబాద్ రాష్ట్రాన్ని స్వతంత్ర భారత దేశంలో విలీనం చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వం లోని దళాలకు సహాయం చేసి, ఆ దళాలు గద్వాల్ మీదుగా హైదరాబాద్ రాష్ట్రంలోకి ప్రవేశించేలా చేసింది. అలా1663లో రాజా పెద సోమభూపాలుడి పాలనతో ప్రారంభమైన గద్వాల సంస్థానపు పాలన 1949లో మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ పాలనతో ముగిసింది. గద్వాల సంస్థానాధీశులు సాహితీ ప్రియులు. కోటలో తరుచుగా సాహిత్య సభలు జరిగేవి. కవులకు సంస్థానా ధీశులు బహుమతు లను కూడా అంద జేసేవారు. చిన సోమ భూపాలుని హయంలో అష్టదిగ్గ జాలనే ఎనిమిది మంది కవులుండే వారు.. వీరి కాలంలో సాహిత్యం విల సిల్లింది. అలా గద్వాలకు విద్వద్గద్వాల అని పేరు వచ్చింది. మహారాణి ఆది లక్ష్మి దేవమ్మ గద్వాల నుంచి ఇద్దరు చేనేత కళాకారులను ఉత్తరప్రదేశ్ లోని వారణాసికి పంపి బనారస్ జరీ చీరలను నేసేందుకు శిక్షణ ఇప్పించింది. గద్వాల చీర తెలంగాణ చేనేత పరిశ్రమకు ఆలవాలం. గద్వాల్లో తయార య్యే చీరలు దేశంలోనే మన్ని కైనవి, పేరెన్నిక గన్నవి. ఇక్కడి నుంచి దేశం లోని ప్రముఖ పట్టణాలకు కళాత్మక చీరలు ఎగుమతి అవుతాయి.

సుమారు నాలుగు శతాబ్దా లుగా గద్వాల సంస్థానా ధీశుల కాలం నుంచి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచెలను సమర్పించే సంప్రదాయం ఉంది. నాటి రాజు సీతారాం భూపాల్ గద్వాల సంస్థానాధీశుల ఇష్టదైవమైన వెంకటేశ్వర స్వామి వారికి పంచెలను సమర్పించే పద్ధతిని ప్రవేశ పెట్టాడు. ఆయన వారసులు నేటికికూడా ఈ పద్ధతిని కొనసాగిస్తున్నారు. 1949 లో సంస్థానాల, జాగీర్దా రుల పాలనలు రద్దు కావటంతో రాణి సంస్థానపు ఆస్తులను, చారిత్రాత్మక గద్వాల కోటను ప్రభుత్వ పరం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరువాత 1962లో జిల్లాలోనే మొట్ట మొదటి డిగ్రీ కళాశాలను ఈ కోటలోపల ఏర్పాటు చేసింది. డిగ్రీ కళాశాల పేరు కూడా రాణి పేరు మీదుగా మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ (మాల్డ్) డిగ్రీ కళాశాలగా పెట్ట బడింది. ఇది మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటైన మొదటి డిగ్రీ కళాశాల. మహా రాణి ఆది లక్ష్మి దేవమ్మ 1953 ఆగస్టు 18న మరణించింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494**

# ముత్తంగి, తెల్లాపూర్‌లో పౌర సమస్యలపై సీఎంసీ కమీషనర్ సమీక్ష..



**సైబరాబాద్**

ప్రజల వద్దకే వెళ్లి స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కరించే లక్ష్యంతో చేపట్టిన “వన్ వార్డ్ ఎవరీ డే” కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమీషనర్ డాక్టర్ శ్రీజన, అధికారులు ముత్తంగి, తెల్లాపూర్ వార్డుల్లో పర్యటించారు. సీఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్,పటాన్ చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతిరెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు ముత్తంగి వార్డులో పర్యటించి స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీల్లో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో, మురుగునీటి వ్యవస్థ పునరుద్ధరణ, నేషనల్ హైవే విస్తరణ పనుల వల్ల దెబ్బతిన్న నీటి సరఫరా పైప్‌లైన్ల పునరుద్ధరణ వంటి సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే 100 అడుగుల రోడ్డుకు ప్రత్యామ్నాయ రహదారి అభివృద్ధి చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు అదనపు పారిశుధ్య కార్మికులను నియమించాలని ప్రజలు కోరారు.

అనంతరం అధికారులు తెల్లాపూర్ వార్డులో పర్యటించారు. ముప్పా ఇంద్రప్రస్థలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కంపోస్టింగ్ ఫెసిలిటీని సీఎంసీ కమిషనర్ ప్రారంభించారు. నెట్ జీరో వేస్ట్ విధానాల అమలుకు తేనా వాలంటీర్లు చేస్తున్న కృషిని కమిషనర్ అభినందించారు. ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. సుస్థిర వ్యర్థాల నిర్వహణలో ప్రజలు, కమ్యూనిటీ సంస్థల భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని సూచించారు. “వన్ వార్డ్ ఎవరీ డే” కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంతో పాటు సుస్థిరమైన పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు సీఎంసీ చర్యలు చేపడుతోంది.

# రేవంత్ రెడ్డి భాషే ఆయనను భస్మం చేస్తుంది..

## ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్




**హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రత్యర్థులపై అనుచిత భాషతో విమర్శలు చేయడం మానుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యమంత్రిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ములుగు, పరకాల పర్యటనల్లో ముఖ్యమంత్రి బూతుల పరంపర కొనసాగించారని దాసోజు శ్రవణ్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి సైకోలా మారిపోయారని, వీధి రౌడీలా మాట్లాడటం రాజకీయమా అని ప్రశ్నించారు. “రేవంత్ రెడ్డిని ఆయన భాషే భస్మం చేస్తుంది. తన నెత్తి మీద తనే చేయి పెట్టుకుని మసి అయిపోతాడు” అని వ్యాఖ్యానించారు. 18 గంటలు పనిచేస్తున్నానని చెప్పుకునే రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. 78 సార్లు ఢిల్లీకి వెళ్లి మూటలు మోశారని ఆరోపిస్తూ, ఆయన పాలనలో అనుముల కుటుంబ దోపిడీ మాత్రమే జరిగిందని విమర్శించారు. పచ్చగా ఉన్న తెలంగాణను బొక్కాబోర్లా పడేశారని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కోర్టుల్లో కేసులు వేయించి అడ్డుకున్నారని దాసోజు శ్రవణ్ ఆరోపించారు. చేవెళ్ల, షాబాద్ ప్రాంతాల్లో భూములపై గద్దల్లా వాలుతున్నారని, త్వరలో కాందిశీకుల భూములపై కూడా పడే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు.

సన్న వడ్లకు మాత్రమే రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొంటే తాను గుండు గీయించుకుంటానని గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన దాసోజు శ్రవణ్, మేనిఫెస్టోలో అలా పేర్కొనకపోతే రేవంత్ రెడ్డి గుండు గీయించుకుంటారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి సోషల్ జస్టిస్ అర్థం తెలుసా అని ప్రశ్నిస్తూ, ఆయనది “సోషల్ జస్టిస్ కాదు.. అనుముల జస్టిస్” అని విమర్శించారు.

ముఖ్యమంత్రి తన అనుచరుడు వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభకు పంపించారని, వి.హనుమంతరావుకు రాజ్యసభ అవకాశం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. తన గొంతు కోసి కోదండరామ్‌ను ఎమ్మెల్సీ చేశారని ఆరోపిస్తూ, కోదండరామ్‌ను శిఖండిలా ముందు పెట్టుకుని రేవంత్ రెడ్డి రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని వ్యాఖ్యానించారు. మహేష్ కుమార్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా తానే చేశానని చెప్పడం ఫ్యూడల్ మనస్తత్వానికి నిదర్శనమని దాసోజు శ్రవణ్ అన్నారు. రేవంత్ రెడ్డి తన ఆస్తులపై చర్చకు రావాలని సవాల్ చేశారు.

కేసీఆర్‌ను విమర్శించడం మానేసి దమ్ముంటే కేటీఆర్, హరీశ్‌రావులను ఎదుర్కోవాలని రేవంత్ రెడ్డికి సూచించారు. అందరి ఇళ్లలో పంచాయతీలు ఉంటాయని, ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని ఇతరుల కుటుంబ వ్యవహారాల్లో ఎందుకు తొంగి చూస్తున్నారని ప్రశ్నించారు.

తిరుపతి రెడ్డి బిడ్డ వివాహానికి రేవంత్ రెడ్డి కుటుంబం ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించిన ఆయన, తిరుపతి రెడ్డి జన్మదిన ఫ్లెక్సీలను ఎందుకు తొలగించారని నిలదీశారు. రాహుల్ గాంధీ, మీనాక్షి నటరాజన్ జోక్యం చేసుకుని రేవంత్ రెడ్డి వైఖరిని మార్చాలని, లేదంటే కాంగ్రెస్‌కు సమాధి తప్పదని వ్యాఖ్యానించారు. కేటీఆర్, హరీశ్‌రావులు తెలంగాణ ఉద్యమకారులని, రేవంత్ రెడ్డి ఎప్పటికైనా తెలంగాణ ద్రోహిగానే మిగిలిపోతారని దాసోజు శ్రవణ్ విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా కేసీఆర్‌కు ఒకే కుటుంబమని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బొమ్మెర రామమూర్తి, గోసుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో “నాగుల చవితి” వేడుకలు ఘనంగా..

**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లామెట్‌పల్లిహొపట్టణంలోని సోమవారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లి పట్టణంలోభక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం నుంచే పలు ఆలయాలు భక్తులతో ఆలయాల వద్ద భక్తుల రద్దీ నేపథ్యంలో నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు పండుగ సందర్భంగా పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది పట్టణంలోని శివాలయం ఖాదీ కాంప్లెక్స్ లోని ఆంజనేయ స్వామి దేవాలయం అలాగే పెద్దమ్మ దేవాలయం భక్తులతో సందడిగా మారాయి మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని నాగదేవతకు పూజలు




నిర్వహించి పాలు పసుపు కుంకుమ లతో ప్రత్యేక పూజలు చేశారు నాగుల చవితి సందర్భంగా కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు నాగదేవతను ప్రార్థించారు

# జీహెచ్‌ఎంసీ ప్రజావాణికి 69 ఫిర్యాదులు..

**హైదరాబాద్**

జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వివిధ సమస్యలపై ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్లు (అడ్మిన్, శానిటేషన్), చీఫ్ సిటీ ప్లానర్, చీఫ్ ఇంజనీర్, డైరెక్టర్ (యూబీడీ), చీఫ్ వెటర్నరీ ఆఫీసర్, జాయింట్ కమిషనర్ (రెవెన్యూ), చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ తదితర అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణిలో జోన్‌ల వారీగా మొత్తం 69 ఫిర్యాదులు నమోదయ్యాయి. షంషాబాద్ జోన్‌లో 8, రాజేంద్రనగర్ జోన్‌లో ఎలాంటి ఫిర్యాదులు నమోదు కాలేదు. చార్మినార్ జోన్‌లో 2, గోల్కొండ జోన్‌లో 2, ఖైరతాబాద్ జోన్‌లో 4, సికింద్రాబాద్ జోన్‌లో అత్యధికంగా



12 ఫిర్యాదులు నమోదయ్యాయి. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయానికి సంబంధించి 41 ఫిర్యాదులు అందాయి. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత విభాగాల అధికారులు పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు.

# నాగులమ్మ ఆలయంలో పోటెత్తిన భక్తజనం

## పుట్టలో పాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్న మహిళలు



**మల్హార్, ప్రత్యక్ష సాక్షి**

మల్హార్ మండల వ్యాప్తంగా నాగపంచమి పర్వదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి. మండలంలోని కొయ్యూరు ప్రసిద్ధ శ్రీ కోయకుంట్ల నాగులమ్మ ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. నాగ దేవత ప్రతిమలు, పుట్టల వద్ద పాలు పోసి, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా పెద్దతూండ్ల గ్రామ పరిధిలోని శ్రీ హనుమత్సహిత సుబ్రహ్మణ్యేశ్వర దత్తాత్రేయ వారాహీ ఆలయంలో సైతం నాగపంచమి పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలని భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయాల నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

# మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో ‘ప్రజావాణి’కి విశేష స్పందన



**మేడ్చల్-మల్కాజిగిరి**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ)లో నిర్వహించిన ‘ప్రజావాణి’ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వివిధ సమస్యలపై జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు మొత్తం 92 వినతులను అధికారులకు సమర్పించారు.

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్, జిల్లా రెవెన్యూ అధికారి మాలతి ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేదా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రజావాణిలో ప్రధానంగా రెవెన్యూ, భూ సంబంధిత సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు, పింఛన్లు, డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సరఫరా, ఆసరా పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలపై వినతులు అందాయి. కార్యక్రమంలో జిల్లా పరిధిలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సీనియర్ నేత సీన పెల్లి ఓదేలు మృతి..

**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఉప్పరపల్లి గ్రామ బీజేపీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ సీన పెల్లి ఓదేలు మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే టీ. రాజేశ్వరరావు, వన్నాల శ్రీరాములు, మండల పార్టీ అధ్యక్షుడు అడుప రాజు, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, దాడి అనిల్ తదితరులు ఉప్పరపల్లిలోని ఆయన నివాసానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు ఓదేలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఓదేలు బీజేపీ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా సేవలందించారని, గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాభివృద్ధికి కృషి చేశారని వారు గుర్తుచేశారు.

ఓదేలు మృతి బీజేపీకి, ఉప్పరపల్లి గ్రామానికి తీరని లోటని



నాయకులు పేర్కొన్నారు. ఆయన లేని లోటు గ్రామానికి ఎంతో బాధాకరమని పలువురు సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నాంపల్లి యాకయ్య, సామాజిక కార్యకర్త కుమారస్వామిసట్ల అనిల్ పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంసీ ప్రజావాణిలో 43 వినతులు.. టౌన్ ప్లానింగ్‌పైనే 28 ఫిర్యాదులు..

**సైబరాబాద్**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపే ఉద్దేశంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను అధికారులకు సమర్పించారు. మొత్తం 43 వినతులు స్వీకరించారు. శాఖల వారీగా చూస్తే టౌన్ ప్లానింగ్ విభాగానికి అత్యధికంగా 28 వినతులు అందాయి. ఇంజినీరింగ్ శాఖకు 10, అర్బన్ బయోడైవర్సిటీ విభాగానికి 3, ఎంటమాలజీకి 1, శానిటేషన్ విభాగానికి 1 వినతి చొప్పున అందాయి. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ ఐడీ, ట్రాకింగ్ లింక్ కేటాయించారు. దీంతో ఫిర్యాదుదారులు తమ సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం కల్పించారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను పారదర్శకంగా పర్యవేక్షించేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ప్రజలు సమర్పించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు సోమవారం ప్రజావాణి కార్యక్రమం కీలక వేదికగా కొనసాగుతోందని సీఎంసీ అధికారులు తెలిపారు. ఈ ప్రజావాణిలో అడిషనల్ కమిషనర్లు వేణుగోపాల్ రెడ్డి, గీతా రాధిక ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తులసి ఆకులతో కషాయం ఇలా తయారు చేసి తరచూ తాగండి..

## ఎన్నో వ్యాధులను తగ్గించుకోవచ్చు..



సీజన్లు మారినప్పుడు సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తుంటాయి. కొందరు జ్వరంతో కూడా బాధపడుతుంటారు. అయితే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటే ఇలాంటి చిన్నపాటి అనారోగ్య సమస్యలు రాకుండా ముందుగానే జాగ్రత్త పడవచ్చు. కరోనా సమయంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై కోవిడ్ మహమ్మారి ఎలాంటి ప్రభావం చూపించిందో అందరికీ తెలిసిందే. కనుక ఎప్పుడైనా సరే ఇమ్యూనిటీ పవర్ అధికంగా ఉంటే రోగాలకు ఎలాంటి భయం చెందాల్సిన పనిలేదు. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే ఒక కషాయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. దీన్ని తయారు చేయడం చాలా సులభం. మన వంట ఇంట్లో లభించే పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ కషాయాన్ని తయారు చేసి తరచూ తాగవచ్చు. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఇక ఆ కషాయం ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

తయారీ ఇలా..: నాలుగు గ్లాసుల నీటిలో అర టీస్పూన్ పసుపు, ఒక చిన్న దాల్చిన చెక్క ముక్క, నాలుగైదు తులసి ఆకులు, కొన్ని మిరియాలు, 2 లవంగాలు, కొద్దిగా వాము, యాలకులు వేసి ఆ నీటిని స్టవ్‌పై పెట్టి బాగా మరిగించాలి. నీరు 2 గ్లాసులు అయ్యే వరకు మరిగిస్తే చిక్కని కషాయం రెడీ అవుతుంది. దీన్ని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. ఈ కషాయం చేయడం చాలా సులభం. ఒకసారి తయారు చేసి 4 రోజుల వరకు నిల్వ చేసి దాన్ని రోజూ కాస్త వేడి చేస్తూ తాగవచ్చు. ఇందులో వాడే పదార్థాలు అన్నీ సహజసిద్ధమైనవే. కనుక ఈ కషాయాన్ని తాగితే మనకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. ఈ కషాయాన్ని తాగితే అనేక ప్రయోజనాలు పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది.

రోగ నిరోధక శక్తికి..: తులసి కషాయాన్ని తాగడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాటం చేస్తుంది. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ సమస్యల నుంచి బాధపడుతున్న వారు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడే బదులు ఈ కషాయాన్ని తయారు చేసి రోజుకు 2 సార్లు తాగితే ఫలితం ఉంటుంది. తులసి కషాయాన్ని సేవిస్తుంటే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకి పోయి గాలి సరిగ్గా ఆడుతుంది. ఊపిరితిత్తుల వాపు తగ్గుతుంది. ఈ కషాయంలో విటమిన్లు ఎ, సి, కె అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

జీర్ణ సమస్యలకు..: తులసి కషాయాన్ని తాగడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం ఎంతో మేలు జరుగుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. తులసి కషాయాన్ని తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ కషాయాన్ని తాగడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఈ కషాయం ఎంతో మేలు చేస్తుంది. ఈ కషాయాన్ని తరచూ సేవిస్తుంటే నోట్లోని బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా తులసి కషాయంతో అనేక లాభాలను పొందవచ్చు.

# నెలసరి సరిగ్గా రాని మహిళలు ఈ డైట్‌ను ఫాలో అయితే మంచిది..

## సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి..



పూర్వం స్త్రీలకు హార్మోన్ల సమస్యలు అంతగా ఉండేవి కావు. ఒక్కొక్కరు గంపెడు మంది పిల్లలను సహజసిద్ధంగా ప్రసవించేవారు. కానీ ఇప్పటి తరం వారు తీవ్రమైన హార్మోన్ల సమస్యలతో బాధపడుతున్నారు. నెలసరి సరిగ్గా రావడం లేదు. దీంతో సంతాన లోపం సమస్య మహిళల్లో పెరుగుతోంది. అలాగే చాలా లేటు వయస్సులో పెళ్లిళ్లు జరుగుతున్నాయి. దీనికి తోడు పని ఒత్తిడి, ఆహారం వంటి అనేక కారణాల వల్ల మహిళలలో హార్మోన్ల సమస్య ఏర్పడి నెలసరి సరిగ్గా రావడం లేదు. దీనికి తోడు పీసీవోడీ వంటి సమస్యలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇవన్నీ సంతానం కలిగేందుకు అవరోధాలుగా నిలుస్తున్నాయి. దీని వల్ల చాలా మంది మహిళలు తమకు సంతానం కలగడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. అయితే మహిళల్లో వచ్చే ఈ హార్మోన్ల సమస్యలకు అనేక కారణాలు ఉంటాయి.

**కారణాలు..:** ప్రస్తుతం చాలా మంది స్త్రీలకు థైరాయిడ్ సమస్య వస్తోంది. యుక్త వయస్సులో ఉన్న అమ్మాయిలు థైరాయిడ్ బారిన పడుతున్నారు. ఇది అలాగే కొనసాగుతుండడం వల్ల వారి సంతాన జీవితంపై ప్రభావం చూపిస్తోంది. దీంతో నెలసరి సరిగ్గా రావడం లేదు. అలాగే చాలా మంది ఆహారం, ఇతర కారణాల వల్ల అధిక బరువుతో బాధఫడుతున్నారు. ఇది కూడా హార్మోన్ల సమస్యకు కారణమవుతోంది. పీసీవోఎస్ ఉన్న మహిళల సంఖ్య కూడా పెరుగుతోంది. చాలా మంది మహిళలు పీసీవోఎస్ కారణంగా సంతానాన్ని పొందలేకపోతున్నారు. అయితే ఈ సమస్యలు ఉన్న మహిళలు కచ్చితంగా డాక్టర్‌ను సంప్రదించాలి. వారు తగు పరీక్షలు నిర్వహించి వ్యాధులను నిర్ధారించి అందుకు అనుగుణంగా మందులను రాస్తారు.

**ఆహారం ముఖ్యం..:** వైద్యులు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ మహిళలు జాగ్రత్తలు పాటించాలి. కొవ్వు అధికంగా ఉండే ఆహారాలను, తియ్యని లేదా నూనె పదార్థాలను తినకూడదు. ఇవి బరువు పెరిగేలా చేస్తాయి. దీంతో మందులను వాడి కూడా ప్రయోజనం ఉండదు. హార్మోన్ల సమస్యలు తగ్గవు. కనుక ఆహారం విషయంలో కచ్చితంగా నియమాలను పాటించాలి. అలాగే నెలసరి సరిగ్గా వచ్చేందుకు గాను అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా తాజా ఆకుకూరలను వారంలో కనీసం 3 సార్లు తినాలి. రోజూ ఏవైనా రెండు మూడు రకాల పండ్లను తింటుండాలి. తృణ ధాన్యాలు, చిరు ధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. చియా సీడ్స్, అవిసె గింజలు, గుమ్మడికాయ విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలతోపాటు బాదం, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా వంటి గింజలను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవన్నీ మహిళల్లో నెలసరి సక్రమంగా వచ్చేలా చేస్తాయి. హార్మోన్ల సమస్యలను తగ్గిస్తాయి. దీంతో సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి.

**శారీరక శ్రమ ఉండాలి..:** పనిచేసే మహిళలు అయితే కచ్చితంగా శారీరక శ్రమ ఉండేలా చూసుకోవాలి. కచ్చితంగా రోజూ 30 నిమిషాల పాటు కనీసం వాకింగ్ అయినా చేయాలి. ఇంటి పట్టున ఉండే మహిళలు ఇంట్లో పని మనుషులను పెట్టుకోకుండా తమ పనులను తామే చేసుకుంటే మేలు. దీంతో చాలా వరకు శారీరక వ్యాయామం జరుగుతుంది. ఇది శరీరాన్ని ఫిట్‌గా ఉంచుతుంది. బరువు తగ్గేలా చేస్తుంది. అలాగే థైరాయిడ్ ఉన్న మహిళలు కచ్చితంగా రోజూ డాక్టర్ సూచించినట్లుగా మందులను వాడాలి. థైరాయిడ్ మెడిసిన్‌ను వాడడం ఎట్టి పరిస్థితిలోనూ ఆపకూడదు. డాక్టర్ చెబితే తప్ప ఆ మందులను వాడడం మానేయకూడదు. ఇలా అన్ని రకాల సూచనలు పాటిస్తూ డైట్‌ను ఫాలో అయితే కచ్చితంగా మహిళల్లో ఉండే హార్మోన్ల సమస్యలు తగ్గుతాయి. నెలసరి సరిగ్గా వస్తుంది. దీంతో సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

# అందానికి రక్ష



ఎండలతో ఆరోగ్యమే కాదు.. అందం కూడా దెబ్బతింటుంది. బయట అడుగుపెడితే చాలు.. చర్మం కందిపోయి నల్లగా మారుతుంది. సన్‌స్క్రీన్ లోషన్ రాసుకున్నా.. అంతంత మాత్రమే ప్రభావం చూపుతుంది. అందుకే, ఆహారంలో కొన్ని పదార్థాలను చేర్చుకుంటే.. అందాన్ని ఎంచక్కా కాపాడుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. %టమాటాల్లో 'లైకోపీన్' అనే యాంటి ఆక్సిడెంట్ ఎక్కువగా లభిస్తుంది. ఇది అతినీలలోహిత కిరణాల నుంచి చర్మానికి రక్షణ కల్పిస్తుంది. సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడటంలో ఆలుగడ్డలు ముందుంటాయి. వీటిలో ఉండే పిండి పదార్థాలు ఎండలకు చర్మం కందిపోకుండా రక్షిస్తాయి. శరీరానికి కొత్త మెరుపును తీసుకొస్తాయి. కాబట్టి, ఈ కాలంలో ఆలుగడ్డ – టమాటాను మెనూలో భాగం చేసుకోండి. ఈ రెండిటికీ ఆలివ్ నూనెను జత చేస్తే.. మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయి. స్ట్రాబెర్రీ, దానిమ్మ, జామ వంటి పండ్లలో ఉండే పోషకాలు.. ఎండల్లో చర్మం నల్లగా మారకుండా కాపాడతాయి. దానిమ్మలో పుష్కలంగా దొరికే ఎలాజిక్ ఆమ్లం.. సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలను అడ్డుకుంటుంది. చర్మంలో కొత్త కణాలను ఉత్పత్తి చేసి.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. స్ట్రాబెర్రీలో ఉండే విటమిన్ సి, జామ పండులో ఉండే యాంటి ఆక్సిడెంట్లు ఎండ నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. చర్మ క్యాన్సర్, ఇతర సమస్యలు రాకుండా కాపాడతాయి. ఇవేకాకుండా.. కివీ, యాపిల్, పుచ్చకాయ వంటి పండ్లు కూడా చర్మానికి రక్షణగా నిలుస్తాయి. టీ, కాఫీలు ఎక్కువగా తాగితే.. వేడి చేస్తుందని అంటారు. కాబట్టి, ఈ వేసవిలో గ్రీన్ టీకి షిఫ్ట్ అయిపోండి. ఇందులోని పోషకాలు ఆరోగ్యానికి, ఫిట్‌నెస్‌కు సాయపడటంతోపాటు ఎండ నుంచీ తగిన రక్షణ కల్పిస్తాయి. ముఖ్యంగా గ్రీన్ టీలో ఉండే ట్యానిక్ ఆమ్లం, ఇతర సమ్మేళనాలు.. ఎండ కారణంగా చర్మం కందిపోకుండా కాపాడతాయి. అంతేకాదు.. గ్రీన్ టీ తాగే వారిలో సన్‌బర్న్ సమస్య చాలా తక్కువగా ఉంటుందని పలు పరిశోధనల్లోనూ తేలింది.

# ప్రకృతి అందించిన ఆరోగ్య ప్రదాయిని మందార..

## ఈ పువ్వుల్లో అడుగడుగునా ఔషధ గుణాలు..



మందార చెట్లు సహజంగానే మన అందరి ఇళ్లలోనూ ఉంటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దాదాపుగా ప్రతి ఇంట్లోనూ మందార మొక్క ఉంటుంది. ఇవి రంగు రంగుల పూలను పూస్తాయి. అయితే ఎరుపు రంగు రకానికి చెందిన ఒంటి రెక్క మందార పువ్వుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ పువ్వులను ఎండబెట్టి వాటిని నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. అలాగే మందార ఆకులు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మందార చెట్టు ఎల్లప్పుడూ పూలను పూస్తూనే ఉంటుంది. దీనికి పెద్దగా పోషణ కూడా అవసరం లేదు. తరచూ కొన్ని నీళ్లను పోస్తే చాలు, చెట్టు చక్కగా పెరుగుతుంది. ఈ చెట్లు మనకు ప్రతి సీజన్‌లోనూ పచ్చగానే కనిపిస్తుంటాయి. మందార పువ్వులను చూడగానే మనస్సుకు ఎంతోఆహ్లాదం కలుగుతుంది. మనస్సుకు ప్రశాంతత లభిస్తుంది. ఈ చెట్లను కుండీల్లో కూడా పెంచవచ్చు.

షుగర్, కొలెస్ట్రాల్ సమస్యలకు..: ఒంటి రెక్క ఎర్ర మందారం పువ్వులలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఆరోగ్యానికి ఈ పువ్వులు ఎంతో మేలు చేస్తాయి. మందారాలనే హైబిస్కస్ అని కూడా ఇంగ్లిష్‌లో పిలుస్తారు. మందార పువ్వులను కొందరు ఇతర పదార్థాలతో కలిపి తింటారు. ఈ పువ్వులను పలు ఔషధాల తయారీలలో, సౌందర్య సాధన ఉత్పత్తులలోనూ వాడుతారు. మనం ఆరోగ్యంగా ఉండేందుకు మందార ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. మందార పువ్వులను యునాని మందుల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ పువ్వులు లేదా ఆకులతో డికాషన్ తయారు చేసి తాగితే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి ఈ పువ్వులు ఎంతో మేలు చేస్తాయి.

రోగ నిరోధక శక్తికి..: మందార పువ్వులలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో రక్తపోటు తగ్గుతుంది. హైబీపీ అదుపులో ఉంటుంది. మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధులు ఉన్నవారు, గొంతు సమస్యలు ఉన్నవారు మందార పువ్వులను ఔషధంగా ఉపయోగించవచ్చు. దీంతో ఆయా వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుంది. మందార పువ్వుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఈ పువ్వుల్లో క్యాల్షియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది ఎముకలను బలంగా మారుస్తుంది. దంతాలు దృఢంగా ఉండేలా చేస్తుంది.

గుండె ఆరోగ్యానికి..: మందార పువ్వుల్లో పీచు అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. జీర్ణక్రియ మెరుగు పడేలా చేస్తుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం ఉన్నవారు ఈ పువ్వులతో తయారు చేసిన టీని తాగితే ఎంతో మేలు జరుగుతుంది. ఆయా సమస్యలు తగ్గిపోతాయి. మందార పువ్వుల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఈ పువ్వుల్లో నైట్రోజన్, ఫాస్ఫరస్, టెటరిక్ యాసిడ్, ఆక్సీలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. మందార పువ్వుల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి. మందార పువ్వులతో టీ తయారు చేసి తాగవచ్చు. లేదా ఈ పువ్వులను పొడిగా చేసి మీరు రోజూ తినే పదార్థాలపై చల్లి తినవచ్చు. ఇలా ఏ రకంగా తీసుకున్నా కూడా మందార పువ్వులతో అనేక లాభాలను పొందవచ్చు.

# షుగర్ అదుపులో ఉండాలంటే ఈ ఆయుర్వేద చిట్కాలను పాటించండి..!




ప్రస్తుత తరుణంలో చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. చిన్న వయస్సులో ఉండే వారికి కూడా మధుమేహం వస్తోంది. ఇందుకు ప్రధాన కారణం అస్తవ్యస్తమైన జీవనశైలే అని చెప్పవచ్చు. సరైన ఆహారం తీసుకోకపోవడం, వేళ తప్పించి ఆలస్యంగా భోజనం చేయడం, రాత్రి పూట ఆలస్యంగా తినడం, జంక్ ఫుడ్‌ను ఎక్కువగా తినడంతోపాటు మద్యపానం, ధూమపానం, ఒత్తిడి వంటి కారణాల వల్ల కూడా డయాబెటిస్ వస్తోంది. ఈ క్రమంలోనే చాలా మంది టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. అయితే టైప్ 1 డయాబెటిస్ అయితే కచ్చితంగా జీవితాంతం మందులను వాడాలి. కానీ టైప్ 2 డయాబెటిస్ అయితే ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తే టైప్ 2 డయాబెటిస్‌ను వెనక్కి మళ్లించవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. ఇందుకు గాను పలు చిట్కాలను కూడా పాటించాల్సి ఉంటుంది.

**దాల్చిన చెక్క, నేరేడు విత్తనాలు..:** డయాబెటిస్‌ను తగ్గించడంలో దాల్చిన చెక్క అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. కణాలు యాక్టివ్‌గా పనిచేస్తాయి. ఇన్సులిన్‌ను శోషించుకుంటాయి. దీంతో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. దాల్చిన చెక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు తాగుతుండవచ్చు. అలాగే మీరు తినే ఆహారాలపై కాస్త దాల్చిన చెక్క పొడిని చల్లి తినవచ్చు. దాల్చిన చెక్క డయాబెటిస్‌ను అదుపు చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. నేరేడు పండ్లు మనకు వేసవి సీజన్‌లో లభిస్తాయి. ఈ పండ్లను తినడం వల్ల కూడా షుగర్ కంట్రోల్ అవుతుంది. అయితే ఈ పండ్లకు చెందిన విత్తనాల పొడి మనకు మార్కెట్‌లో ఎప్పుడైనా లభిస్తుంది. ఈ పొడిని నీటిలో కలిపి రోజుకు 2 సార్లు తాగుతుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు నేరేడు పండ్ల విత్తనాలు ఒక వరం అనే చెప్పవచ్చు. ఇవి షుగర్‌ను సమర్థవంతంగా అదుపు చేస్తాయి.

**మెంతులు, కాకరకాయ జ్యూస్..:** డయాబెటిస్ నియంత్రణలోకి రావాలంటే మెంతులను కూడా తీసుకోవచ్చు. రోజూ రాత్రి పూట నీటిలో ఒక టీస్పూన్ మెంతులను నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం ఆ మెంతులను తిని ఆ నీళ్లను తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే కచ్చితంగా 2 వారాల్లో చెప్పుకోదగిన మార్పు కనిపిస్తుంది. డయాబెటిస్ బార్డర్ లైన్‌లో ఉన్నవారు ఈ చిట్కాలను పాటిస్తే మందులను వాడాల్సిన అవసరం రాదు. అలాగే షుగర్‌ను అదుపు చేసేందుకు కాకరకాయ కూడా పనిచేస్తుంది. రోజూ 30 ఎంఎల్ మోతాదులో కాకర జ్యూస్‌ను సేవిస్తుండాలి. ఉదయం పరగడుపున సేవిస్తుంటే షుగర్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది.

**పసుపు, తులసి ఆకులు..:** షుగర్‌ను తగ్గించడంలో పసుపు కూడా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా పసుపులో కర్‌క్యుమిన్ అధికంగా ఉంటుంది. ఇది షుగర్‌ను పూర్తిగా అదుపు చేస్తుంది. పసుపును నీటిలో వేసి మరిగించి తాగుతుంటే షుగర్‌ను అదుపు చేయవచ్చు. లేదా రాత్రి పూట పాలలో పసుపు కలిపి కూడా తాగవచ్చు. అయితే పాలు కొవ్వు తీసినవి అయి ఉండాలి. అలాగే తులసి ఆకులు కూడా షుగర్‌ను అదుపు చేస్తాయి. ఉదయాన్నే పరగడుపునే తులసి ఆకుల రసాన్ని సేవిస్తుంటే షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. తులసి ఆకుల్లో యాంటీ డయాబెటిక్, యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి డయాబెటిస్‌ను సమర్థవంతంగా నియంత్రిస్తాయి. ఇలా పలు చిట్కాలను పాటిస్తూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అనుసరిస్తే షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

# కేటాయించిన ఇళ్లలో వెంటనే నివసించాలి : కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

నిరుపేద కుటుంబాలకు సొంత ఇళ్లు ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో వెంటనే నివసించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సూచించారు.సోమవారం శాయంపేటలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల బ్లాక్‌లను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ముందుగా బ్లాక్‌లను సందర్శించి అక్కడ అందు బాటులో ఉన్న మౌలిక సదు పాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ..ఇప్పటివరకు ఇళ్లు మం జూరైన లబ్ధిదారులు వెంటనే తమకు కేటాయించిన ఇళ్లలో నివసించాలని కోరారు. ప్రభు త్వం నిరుపేద కుటుంబాలకు అందిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులు సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇళ్లు మంజూరై, కేటాయింపు పూర్తయిన వారు వెంటనే తమ ఇళ్లలోకి వెళ్లి నివాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా అవసర మైన మౌలిక వసతులను అందు బాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదే శించారు.మొత్తం 19 బ్లాక్‌ల కు గాను ప్రస్తుతం 6 బ్లాక్‌లకు విద్యుత్ సౌకర్యం అందు బాటులో ఉందన్నారు.మిగతా బ్లాక్‌లకు కూడా వారం రోజుల్లో గా విద్యుత్ సౌకర్యం కల్పిం చేలా తక్షణ చర్యలు తీసుకో వాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు.ఈ పరిశీల నలో హౌసింగ్ పీడీ సిద్దార్థ్ నాయక్, ఆర్అండ్‌బీ ఈఈ, హౌసింగ్ ఏఈ, డీఈలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు..

## మాజీ ఎమ్మెల్యే దాస్యమును అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు.. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి లను రద్దు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించిన... మాజీ ఎమ్మెల్యే దాస్యం



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు అందించే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నందుకు నిరసనగా టిఆర్ఎస్ పార్టీ మహిళలు పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను రద్దు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం తప్పదు అంటూ నినాదాలు చేస్తూ బాలసముద్రంలోని పార్టీ కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని మహిళలు నేతలు నిర్వహించారు. ప్లే కార్డులు పట్టుకొని మహిళలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లను పోలీసులు అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్కు తరలించారు.

ఈ కార్యక్ర మంలో కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఉడుతల సారంగ పాణి, అశోక్ యాదవ్, టిఆర్ఎస్వి నేత ప్రశాంత్, తక్కెళ్ళపల్లి వినీల్ రావు, నయీమ్, ఖలీల్, వీరేందర్, సెల్వాజి రవీందర్రావు, రామ్మూర్తి, మహిళ నాయకు రాలు ఏరుకొండ హైమావతి, నాగ్రశీం, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కవులకు అక్షర శ్రీ విశిష్ట పురస్కారం..



**(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)**

జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ విశ్వసాహితీ కళావేదిక ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా తాడేపల్లిగూడెంలోని గమిని ఫంక్షన్ హాల్ లో జరిగిన సభలో కరీంనగర్ కు చెందిన కవులు సబ్బని లక్ష్మీనారాయణ సంకేపల్లి నాగేంద్ర శర్మ వైరాగ్యం ప్రభాకర్ వెల్ముల జయపాల్ రెడ్డి నూజెట్టి రవీంద్రనాథ్ లను" అక్షర శ్రీ "విశిష్ట గౌరవ పురస్కారాన్ని అందించి ఘనంగా సన్మానం చేశారు. విశ్వసాహితీ సంస్థ అక్షర మహోత్సవం ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజున గమిని ఫంక్షన్ హాల్ లో విశ్వ సాహితీ గౌరవ సలహాదారు శ్రీ గట్టిం మాణిక్యాలరావు సభాధ్యక్షతన జరిగిన సభలో సాహితీ రంగంలో చేస్తున్న విశిష్ట కృషిని గుర్తించి వీరికి ఈ అవార్డును అందించినట్లు విశ్వ సాహితీ కళా వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు కొల్లి రమావతి తెలిపారు.ఈ సందర్భంగా సబ్బని లక్ష్మీనారాయణ హిందీలోకి అనువాదం చేసిన మౌన సముద్ర్ పుస్తకాన్ని గజల్ శ్రీనివాస్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఇతర ప్రాంతాల నుంచి కూడా శతాధిక కవులు పాల్గొన్నారు.

# తాడిచర్ల పిఏసిఎస్ లో గోల్డ్ అప్రైజర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**మల్హర్, ప్రత్యక్ష సాక్షి**

తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో గోల్డ్ లోన్ కార్యకలాపాల నిర్వహణ కోసం 'గోల్డ్ అప్రైజర్' (బంగారు పరీక్షకుడు) పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చైర్మన్ ఇప్ప మొండయ్య, పాలకవర్గం ఒక ప్రకటనలో తెలిపింది. స్వర్ణకార సమాజానికి చెంది, బంగారం స్వచ్ఛత, నాణ్యతను కచ్చితంగా అంచనా వేయగల నైపుణ్యం, అనుభవం ఉన్నవారు ఈ పోస్టుకు అర్హులు. బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఉంటుంది.

ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, విద్యా అర్హతలు, అనుభవ ధ్రువపత్రాలు మరియు ఆధార్ కార్డు జెరాక్స్ నకళ్లతో కూడిన దరఖాస్తులను ఈనెల 24వ తేదీ (సోమవారం) లోపు కార్యాలయ పని వేళల్లో తాడిచర్ల పిఏసిఎస్ కార్యాలయంలో సమర్పించాలి. అభ్యర్థుల అర్హతలు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఇతర వివరాలకు సంఘ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలియజేశారు.

# సుద్దాల పంచాయతీ కార్యదర్శి సాగర్‌కు ఘనంగా సన్మానం..

**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

ప్రభుత్వ విప్ , పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు , కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామపంచాయతీ కార్యదర్శి సాగర్ ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పంద్రాగస్టు రోజు జరిగిన కార్యక్రమంలో ప్రశంస పత్రం అందుకున్నారు, ఈ మేరకు సుద్దాల గ్రామంలో జరిగిన కార్యక్రమం లో కార్యదర్శి సాగర్ ను సర్పంచ్ ఓజ్జ సంపత్ , వార్డు సభ్యులు ముత్యాల శ్రీనివాస్. పాలకవర్గం , ఎల్ఐసి శ్రీనివాసరావు , బొంకూరి ఐలయ్య యాదవు, కల్వల శ్రీనివాస్ , గ్రామపంచాయతీ సిబ్బంది సాగర్ కు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.



# కూకట్‌పల్లి జర్నలిస్ట్‌లకు ఇండ్ల కేటాయింపుపై అడిషనల్ కలెక్టర్‌కి వినతి

## సీనియారిటీ పరిగనణలోకి తీసుకుంటాం : అడిషనల్ కలెక్టర్



**ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి, (కూకట్ పల్లి )**

జర్నలిస్ట్ లకు ఇండ్ల కేటాయింపు, ఇండ్ల స్థలాలు కేటాయింపు లో నిష్పక్ష పాతంగా క్షేత్రస్థాయిలో విచారించి సీనియర్టీ పరంగా కేటాయింపు జరగాలని సీనియర్ జర్నలిస్టులు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కి వినతిపత్రం ఇవ్వడం. జరిగింది.

**సీనియారిటీ పరిగనణలోకి తీసుకుంటాం : అడిషనల్ కలెక్టర్..**

జరిగిన పరిణామాలు , జరుగుతున్న పరిణామాలు అన్ని అడిగి తెలుసుకున్న అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ నిష్పక్ష పాతంగా పూర్తిగా పరిశీలించి కేటాయింపు జరిగేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ లు మండపాక కళ్యాణ్ చక్రవర్తి, దాదె వెంకట్, ఎమ్. ఎస్.ఆనంద్ రావు, బెల్లం శంకర్, అంబటి వెంకట్, ఎమ్. మహేశ్వర్ రెడ్డి, డి. విజయ్ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా కే వేంకయ్యను సన్మానించిన కళాశాల సిబ్బంది..



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే వేంకయ్య 2026 విద్యా సంవత్సరంలో ఉత్తమ సేవలు అందించిన నేపథ్యంలో ఉత్తమ ప్రిన్సిపాల్ గా ప్రశంసా పత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ చేతుల మీదుగా స్వీకరించిన సందర్భంగా ఆ కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది తదితరులు సోమవారం రోజున ఆ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న ఆధ్వర్యంలో సిబ్బంది ప్రిన్సిపాల్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,బోధన మరియు బోధనేతర సిబ్బంది సమిష్టి కృషి వల్లనే ఈ అవార్డు లభించిందని అన్నారు.

ఈ అవార్డు రావడంతో మన కళాశాలకు జిల్లా స్థాయిలోనే ఒక గుర్తింపు లభించడం తో పాటు తనపై మరింత బాధ్యత పెరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య స్పష్టం చేశారు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న మాట్లాడుతూహొహొప్రిన్సిపాల్ చేస్తున్న కృషి వల్లనే కళాశాలకు జిల్లా స్థాయిలోనే ఒక ప్రత్యేక గుర్తింపు లభించిందని కొనియాడారు భవిష్యత్తులో మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నత స్థాయిలో నిలుస్తుందన్న ధీమాను పలువురు వక్తలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ మరియు ఆంగ్ల సహాయ ఆచార్యులు బిల్ల రాజేందర్ దోస్త్ కన్వీనర్ మరియు కామర్స్ హెచ్ఓడీ ఏ మనోజ్ కుమార్ లెక్చరర్లు అంజయ్య, శ్రీకాంత్‌హొహొసత్య శోధన్,మధు లక్ష్మి నారాయణ బాబు, శ్రీనివాస్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా..



**గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం**

బీడీ కార్మికులు, వృద్ధులకు నూతన పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కొనసాగించాలని, బీడీలు చుట్టే మహిళలకు, వృద్ధులకు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీడీ కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

# జపాన్ పర్యటనకు ఎంపికైన ఉపాధ్యాయుడు డాక్టర్ బొమ్మెర కుమారస్వామి.. పలువురి అభినందనలు

**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్పోజర్ విజిట్ లో భాగంగా మరియు ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం కొరకు జపాన్ పర్యటనకు ఎంపిక చేసిన ఉపాధ్యాయులలో పర్వతగిరి మండలం ఎంపీయుపిఎస్ దౌలత్ నగర్ పాఠశాల నుండి ఉపాధ్యాయుడు డాక్టర్ బొమ్మెర కుమారస్వామి ఎంపికవ్వడం అభినందనీయమని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 05-09-2026 నుండి 12-09-2026 వరకు కొనసాగే ఈ విద్యా పర్యటనలో జపాన్ దేశంలోని విద్యా విధానాలు బోధన పద్ధతులు వినూత్న కార్యక్రమాలను అధ్యయనం చేయడం జరుగునని తెలిపారు. మన రాష్ట్రంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పును తీసుకురావాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ఈ అధ్యయనం మరింత తోడ్పడుతుందని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దోహదపడుతుందని అన్నారు.



ఈ సందర్భంగా డాక్టర్ బొమ్మెర కుమారస్వామి ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం కొరకు జపాన్ పర్యటనకు ఎంపిక కావడం పట్ల కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ బక్కి దిగంబర్ రావు, డీఈవో రంగయ్య నాయుడు, ఏ ఎం ఓ సృజన్ తేజ, 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్ జనతాపరపతి సంఘం అధ్యక్షులు కెడల మల్లేశం ఉపాధ్యక్షులు పెరుమండ్ల రమేష్ అనుమాండ్ల రమేష్ కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహ రాములు, కోల రాము వీరభద్ర పరపతి సంఘం అధ్యక్షులు బక్కి వీర సాయి ప్రసాద్ గాదె మల్లేశం మిత్ర పరపతి సంఘం అధ్యక్షులు చిగిరి కుమారస్వామి ఆర్ టీ డబ్ల్యూ ఎస్ అధ్యక్షులు దామరకొండ సదానందం కార్యదర్శి జడల శ్రీనివాస్ వినాయక పరపతి సంఘం అధ్యక్షుడు బత్తిని వీరభద్రయ్య జై హనుమాన్ పరపతి సంఘం అధ్యక్షులు పోశాల మల్లికార్జున్ కత్తి సాంబేశం, సాంబయ్య సాయి నగర్ కాలనీ రామానుజం జగదీశ్వర్, ఆర్ వై ఎఫ్ కొట్టే వినయ్, దువ్వ రాజు, కర్నే రవీందర్ ముత్తినేని రామ్మూర్తి కొట్టే సదానందం, కెడల జనార్ధన్ తదితరులు బొమ్మెర కుమారస్వామికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# శివగంగేశ్వర ఆలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ రంగశాయిపేట శివారు ఖిలా వరంగల్ మండల పరిధిలోని దామెర చెరువు గట్టు వద్ద ప్రతిష్ఠించనున్న శివగంగేశ్వర స్వామి మంటప ప్రారంభోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు,భక్తులు, ప్రముఖుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది, శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ శివగంగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం మరియు ప్రారంభోత్సవ కార్యక్రమం భక్తులు మరియు గౌరవ దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23-08-2026 ఆదివారం శ్రావణ మాస శుభ సందర్భంగా శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.దామెర చెరువు పరిసర ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడంతో పాటు భక్తులకు ప్రశాంతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా శివగంగేశ్వర ఆలయం నిలవాలని ఆకాంక్షించారు.



ఈ పవిత్ర కార్యక్రమానికి భక్తులు, ఆధ్యాత్మికవేత్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు మరియు హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యక్షులు అనిల్ విజ్ఞప్తి చేశారు.శివం శాంతం జగన్నాథం లోకానుగ్రహ కారణం" అనే శివతత్వ స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడెం కుమార్,ప్రధాన కార్యదర్శి మునుకుంట్ల రాములు, సహాయ కార్యదర్శి జక్కుల రాందేవ్,కోశాధికారి నాగపురి సురేందర్, సహాయకోషాధికారి కోరె రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేదాసి రాజేష్, సులగం అశోక్, ఆర్గనైజర్స్ తేలు భాస్కర్, పత్తి శంకర్, మురికి రవి, అడ్డగట్ల జ్ఞానేశ్వర్,కార్యవర్గ సభ్యులు మూల రంగయ్య, కాసర్ల భాస్కర్,కత్తెరపల్లి వేణు,ముఖ్య సలహాదారులు శంకేశి వెంకటేశ్వర్లు, చిట్యాల ప్రేమ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలిగేడు భవాని రామలింగేశ్వర ఆలయంలో ప్రసాద వితరణ..

**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

ఎలిగేడు మండల కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వర శివాలయం ఆలయంలో మొదటి శ్రావణం సోమవారం మరియు నాగుల పంచమి సందర్భంగా గుడికి దర్శనం కోసం వచ్చిన భక్తులకు మాజీ ఉపసర్పంచ్ గుడుగుల మహేందర్ శ్రీలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేశారు, మహిమ కల ఈ శివాలయం బ్రహ్మ సూత్రం కలిగిన ఆలయంలో భక్తిశ్రద్ధలతో కొబ్బరికాయ పూలమాలలతో ధూప దీప నైవేద్యం సమర్పించి అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సేగమ దయాకర్ శర్మ తో ప్రసాద వితరణ పంపిణీ జరిగింది . ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల కుల పెద్దలు గుర్రం లక్ష్మీనారాయణ గౌడ్, ఉస కోయిల భూపతి, కట్ల ప్రకాష్ ,కవంపల్లి నారాయణ ,నక్క మల్లయ్య చెదల లచ్చయ్య, అమ్ముల శ్రీనివాస్ , ముత్కల మల్లేశం ,తదితరులు పాల్గొన్నారు



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com